

మాజీమంత్రి హరీష్‌రావును కలిసిన మాజీ కార్పొరేటర్ వెంకట్‌రెడ్డి తదితరులు

బీఆర్ఎస్ అభ్యర్థి విజయానికి కృషి చేయాలి

● మాజీమంత్రి హరీష్‌రావు

రాంనగర్, అక్టోబరు 12(ఆంధ్రజ్యోతి) : జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపు కోసం బీఆర్ఎస్ శ్రేణులంతా కృషి చేయాలని మాజీమంత్రి హరీష్‌రావు సూచించారు. ఆదివారం జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతకు మద్దతుగా బాగ్అంబర్‌పేట కార్పొరేటర్ బి.పద్మావెంకట్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ బి.వెంకట్‌రెడ్డిల ఆధ్వర్యంలో నాయకులు అంబర్‌పేట నుంచి ప్రచారానికి తరలివెళ్లారు. ఈ సందర్భంగా హరీష్‌రావును కలిసి బీఆర్ఎస్ గెలుపుపై చర్చించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మిరియాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నాట్య శిక్షణతో పిల్లల్లో ఏకాగ్రత

చిక్కడపల్లి, అక్టోబరు 12(ఆంధ్రజ్యోతి): నాట్య శిక్షణతో పిల్లల్లో ఏకాగ్రత పెంపొందుతుందని ప్రముఖ నాట్యగురువు డా. ప్రసన్నరాణి అన్నారు. విజయ మాధవి సేవా సాంస్కృతిక అకాడమి ఆధ్వర్యంలో ముద్రమంజీరం పేరుతో శాస్త్రీయ నృత్య ప్రదర్శనల కార్యక్రమం ఆదివారం ఆకట్టుకునేలా సాగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న డా. ప్రసన్నరాణి నృత్య ప్రదర్శనలు నిర్వహించిన బాల కళాకారులకు సర్టిఫికెట్లు బహూకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలకు చిన్నప్పట్నుంచే నాట్యం పట్ల అభిరుచి పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు విజయమాధవి కిశోర్, నృత్యగురువులు హర్షిత, జయలక్ష్మి, అనంతలక్ష్మి, రష్మిత కల్మాడి, జ్యోతిరెడ్డి, భరణి కాంతి, అక్మిత, రేడియో జాకీ శేఖర్‌బాషా, నటుడు సుమిత్‌రాయ్ పాల్గొన్నారు.

నవ్యనాటక సమితి సాంస్కృతిక రంగ కృషి అపూర్వం

చిక్కడపల్లి, అక్టోబరు 12(ఆంధ్రజ్యోతి): ఆరు దశాబ్దాలుగా నవ్యనాటక సమితి జాతీయస్థాయిలో శాస్త్రీయ సంగీత నృత్య పోటీలను నిర్వహిస్తూ యువ కళాకారులను ప్రోత్సహిస్తున్న నవ్యనాటక సమితి సాంస్కృతిక రంగ కృషి అపూర్వమైనదని రాష్ట్ర ఖజానా, లెక్కలశాఖ ఉపసంచాలకురాలు జి. వసుంధర అన్నారు. చిక్కడపల్లిలోని సమితి కార్యాలయంలో ఆదివారం అఖిలభారత సంగీత, నృత్యపోటీల స్వర్ణోత్సవ సందర్భంగా సునాద వినోదిని పేరుతో ఒక ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. గత సంవత్సరాల్లో ఈ పోటీల్లో బహుమతులు గెల్చుకున్న 50మంది సంగీత నృత్యరంగ ప్రముఖులను ఒక వేదికపైకి చేర్చి అందరిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో తాడేపల్లి శ్రీనివాస్, రజిత్‌కుమార్, జొన్నలగడ్డ అనురాధ, సువర్ణలత, తాడేపల్లి లోకనాథశర్మ, ప్రకాష్, పాండురంగ ముతాళిక్, కల్పనాకిశోర్, గీతాగణేష్, సంజయ్‌కుమార్‌జోషి, నిర్వాహకులు వేమరాజు విజయ్‌కుమార్, ఇందిరాహేమ, మధుమతి, సుధామాల పాల్గొన్నారు.



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న విహారి తదితరులు

సంక్షిప్త రామాయణం, సుందరకాండం సప్తపదుల సంపుటి ఆవిష్కరణ

చిక్కడపల్లి, అక్టోబరు 12(ఆంధ్రజ్యోతి): మహిత సాహితి ఆధ్వర్యంలో సత్యవతి దినవహి రచించిన సంక్షిప్త రామాయణం, సుందరకాండం సప్తపదుల సంపుటి ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం త్యాగరాయ గానసభలో జరిగింది. పుస్తకాన్ని ప్రముఖ కథారచయిత, విమర్శకులు విహారి ముఖ్యఅతిథిగా పాల్గొని ఆవిష్కరించారు. సాహితీ విలువలు పెంచే విధంగా రచనలు రావడం అభినందనీయమన్నారు. సంక్షిప్త రామాయణం, సుందరకాండం సప్తపదుల సంపుటి రచనలు పాఠకులను ఆసాంతం చదివిస్తాయన్నారు. ఈ రచనల్లో సాహితీ విలువలు పుష్కలంగా ఉన్నాయన్నారు. కార్యక్రమంలో సుందరి నాగమణి, శ్రీపాద స్వాతి, శిష్లా మాధవి, మాధవి తదితరులు పాల్గొన్నారు.

'జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ విజయం తథ్యం'

నల్లకుంట, అక్టోబరు 12(ఆంధ్రజ్యోతి) : జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్‌యాదవ్ విజయం తథ్యమని పార్టీ గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి చింతల నవీన్‌కుమార్ ముదిరాజ్ ధీమా వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆదివారం జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్‌ను మర్యాదపూర్వకంగా నవీన్‌కుమార్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నల్లకుంట డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ నాయకులు కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూబ్లీహిల్స్‌లో పార్టీ అభ్యర్థి విజయం కోసం నల్లకుంట డివిజన్ నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేస్తున్నామన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్నామన్నారు.



కరాటే బెల్ట్‌లను ప్రదానం చేస్తున్న కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్‌గౌడ్

కరాటేలో శిక్షణ పొందాలి : మహాలక్ష్మి రామన్‌గౌడ్

బర్కత్‌పుర, అక్టోబరు 12(ఆంధ్రజ్యోతి): ఆత్మవిశ్వాసం, మనోధైర్యం కోసం కరాటేలో శిక్షణ పొందాలని హిమాయత్‌నగర్ కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్‌గౌడ్ అన్నారు. ఆదివారం కాచిగూడలోని జీవీఆర్ కరాటే అకాడమిలో నిర్వహించిన కలర్ బెల్ట్ గ్రేడింగ్ పోటీలో 50మంది విద్యార్థులు పాల్గొని ఉత్తీర్ణులయ్యారు. వారికి కరాటే బెల్ట్‌లు, సర్టిఫికెట్లను ఆమె ప్రదానం చేసి మాట్లాడారు. కరాటే వల్ల మానసిక ఉల్లాసంతో పాటు ఆత్మరక్షణకు దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో అకాడమి డైరెక్టర్ డాక్టర్ జి.ఎస్.గోపాల్‌రెడ్డి, నర్సింగ్‌రావు, కరీమ్, అమృతారెడ్డి, ఘన సంతోషిణిరెడ్డి, మహేందర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న భజరంగ్‌సేన రాష్ట్ర అధ్యక్షుడు శివప్రసాద్

లవ్ జిహాద్‌కు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం

బర్కత్‌పుర, అక్టోబరు 12(ఆంధ్రజ్యోతి) : లవ్ జిహాద్ మత మార్పిడిలకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపడుతున్నట్లు భజరంగ్‌సేన రాష్ట్ర అధ్యక్షుడు డి.శివప్రసాద్ వెల్లడించారు. గోరక్షణ, హిందూ దేవాలయాల పరిరక్షణకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఆదివారం నింబోలిఅడ్డలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన భజరంగ్‌సేన నూతన కార్యవర్గాన్ని ఎన్నుకుని నియామక పత్రాలు అందజేసి మాట్లాడారు. ప్రస్తుతం ఉన్న రాష్ట్ర అధ్యక్షుడిని తొలగించి కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలన్నారు. గోవధను పూర్తిగా నిషేధించాలని, గోవుల పరిరక్షణకు పటిష్టమైన చర్యలు ప్రభుత్వం తీసుకోవాలన్నారు. గోవులను హింసిస్తున్న వారిని ఎట్టి పరిస్థితుల్లో వదిలిపెట్టమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సేన రాష్ట్ర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



గాంధీనగర్ డివిజన్ సురభి స్కూల్ కేంద్రంలో పోలియో చుక్కలు వేస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్, బీఆర్ఎస్ నేతలు ముఠా జైసింహ, రాకేష్, నరేష్



కవాడిగూడ గ్రంథాలయంలో చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న కార్పొరేటర్ రచనశ్రీ, బీజేపీ రాష్ట్ర నాయకులు వెంకటేష్, మహేందర్‌బాబు తదితరులు



జవహర్‌నగర్ కమ్యూనిటీహాల్‌లో పోలియోచుక్కలు వేస్తున్న గాంధీనగర్ కార్పొరేటర్ పావని వినయ్‌కుమార్



బాగ్‌లింగంపల్లి బస్తీ దవాఖానాలో పల్స్‌పోలియో కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కార్పొరేటర్ రవిచారి

పోలియో రహిత సమాజాన్ని నిర్మించాలి

ముషీరాబాద్, అక్టోబరు 12(ఆంధ్రజ్యోతి): పోలియో రహిత సమాజ స్థాపనకు 5సంవత్సరాలలోపు చిన్నారులకు తప్పనిసరి పోలియో చుక్కల మందు వేయించాలని ముషీరాబాద్ కార్పొరేటర్ సుప్రియానవీన్ గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం పల్స్ పోలియో దినోత్సవాన్ని పురస్కరించుకొని భోలక్‌పూర్ ముషీరాబాద్‌లో చిన్నారులకు పోలియో చుక్కల మందు వేశారు. ఈసందర్భంగా కార్పొరేటర్ ముషీరాబాద్‌లోని భరత్‌నగర్‌లో చిన్నారులకు చుక్కల మందు వేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ముషీరాబాద్ డివిజన్ అధ్యక్షుడు కంచి ముదిరాజ్, నాయకులు అనిల్‌కుమార్ పాల్గొన్నారు.



అంబర్‌పేటలో చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జి. ఆనంద్‌గౌడ్, పార్టీ అంబర్‌పేట నియోజకవర్గ జాయింట్ కన్వీనర్ మైలారం రాజు తదితరులు

ముషీరాబాద్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో..

ముషీరాబాద్ ప్రభుత్వ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ మనోజ్‌రెడ్డి చిన్నారులకు చుక్కల మందువేశారు. భోలక్‌పూర్‌లో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు అక్లక్ హుస్సేన్ 5సంవత్సరాలలోపు చిన్నారులకు పోలియో చుక్కల మందు వేశారు. రంగానగర్‌లో బీఆర్ఎస్ భోలక్‌పూర్ డివిజన్ అధ్యక్షుడు వై. శ్రీనివాస్‌రావు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.

చిక్కడపల్లి: ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని బిడ్డ అంగవైకల్యాన్ని ఎదుర్కొనే ఏకైక మార్గం ఇదేనని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. గాంధీనగర్ డివిజన్‌లోని సురభి స్కూల్‌లో పోలియో కేంద్రాన్ని ఎమ్మెల్యే ముఠా గోపాల్ పిల్లలకు పోలియో చుక్కలు వేసి ఆదివారం ప్రారంభించారు. బీఆర్ఎస్ యువనేత ముఠా జైసింహ, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు రాకేష్, సీనియర్ నాయకుడు ముఠా నరేష్ తదితరులు పాల్గొన్నారు.

గాంధీనగర్ డివిజన్ జవహర్‌నగర్ కమ్యూనిటీహాల్‌లో..

గాంధీనగర్ డివిజన్ జవహర్‌నగర్ కమ్యూనిటీహాల్‌లో ఆదివారం నిర్వహించిన పల్స్‌పోలియో కార్యక్రమానికి కార్పొరేటర్ పావనివినయ్‌కుమార్ హాజరై పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. కార్యక్రమంలో బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంటు జాయింట్ కన్వీనర్ వినయ్‌కుమార్, నాయకులు శ్రీకాంత్, నర్సు కృపారాణి, అంగన్‌వాడి టీచర్ నరసమ్మ, ఆశావర్కర్లు దుర్గాభవాని, మాణిక్యమ్మ పాల్గొన్నారు.

రాంనగర్ : పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాంనగర్ కార్పొరేటర్ కె.రవిచారి సూచించారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి బస్తీ దవాఖానాలో పల్స్‌పోలియో కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించి మాట్లాడారు. 0 నుంచి 5 సంవత్సరాల పిల్లలందరికీ తల్లిదండ్రులు పోలియో చుక్కలు వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అడిక్‌మెట్ డివిజన్‌లోని మీ సేవ వద్ద..

అడిక్‌మెట్ డివిజన్‌లోని మీ సేవ వద్ద పల్స్‌పోలియో కార్యక్రమాన్ని బీఆర్ఎస్ నగర సీనియర్ నాయకుడు నేత శ్రీనివాస్, పార్టీ అడిక్‌మెట్ డివిజన్ ప్రధాన కార్యదర్శి కె.సురేందర్ ప్రారంభించారు. సబర్మతినగర్‌లో పల్స్‌పోలియో కార్యక్రమాన్ని తెలంగాణ జన సమితి ముషీరాబాద్ నియోజకవర్గ కన్వీనర్ మెరుగు శ్రీనివాస్ యాదవ్ ప్రారంభించారు.

నల్లకుంట : నల్లకుంట డివిజన్‌లోని రత్నానగర్ కమ్యూనిటీహాల్‌లో ఆదివారం ఉదయం 7నుంచి సాయంత్రం 5గంటల వరకు పోలియోచుక్కల కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కే.పీ.మురళీకృష్ణ చిన్నారులకు పోలియో చుక్కలు వేసి మాట్లాడారు. 5 సంవత్సరాలలోపు ప్రతి చిన్నారులకు తల్లిదండ్రులు పోలియో చుక్కలు వేయించడం తప్పనిసరి బాధ్యత అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సీ.హెచ్.మురళీకృష్ణ, శ్రవణ్‌కుమార్, కుమార్, రాజేష్, సుధాకర్, లింగం, శ్రవణ్య, ఆశావర్కర్ దీపిక, రిషిత పాల్గొన్నారు.

కవాడిగూడ : పోలియో మహమ్మారిని రూపుమాపేందుకు చిన్నారుల తల్లిదండ్రులతో పాటు ప్రతి ఒక్కరూ పాటుపడాలని కవాడిగూడ కార్పొరేటర్ జి.రచనశ్రీ సూచించారు. పల్స్‌పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం కవాడిగూడ డివిజన్‌లోని కొత్తబజార్‌లోని గ్రంథాలయంలో ఏర్పా టు చేసిన పల్స్‌పోలియో కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులకు పల్స్‌పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు జి.వెంకటేష్, నగర నాయకుడు ఎంసీ మహేందర్‌బాబు, ఆస్పత్రి సిబ్బంది, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

డిబిఆర్ మిల్ హెల్త్ సెంటర్‌లో..

కవాడిగూడ లోయర్ ట్యాంక్‌బండ్‌లోని డిబిఆర్ మిల్ హెల్త్ సెంటర్‌లో ఆదివారం నిర్వహించిన పల్స్‌పోలియో కార్యక్రమంలో డాక్టర్ అవంతి పా ల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఆమె మాట్లాడుతూ ఐదు సంవత్సరాల్లోపు చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తద్వారా చిన్నారులకు ఎలాంటి అంగవైకల్యం లేకుండా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.



ముషీరాబాద్‌లో చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న కార్పొరేటర్ సుప్రియానవీన్‌గౌడ్



కవాడిగూడ డిబిఆర్ మిల్ హెల్త్ సెంటర్‌లో చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న ఆస్పత్రి డాక్టర్ అవంతి తదితరులు



భోలక్‌పూర్‌లో చిన్నారులకు చుక్కల మందు వేస్తున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు అక్లక్ హుస్సేన్



ముషీరాబాద్ ప్రభుత్వ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చుక్కల మందు వేస్తున్న ఆస్పత్రి వైద్యాధికారి డాక్టర్ మనోజ్‌రెడ్డి



రత్నానగర్ కమ్యూనిటీహాల్‌లో చిన్నారులకు పోలియో చుక్కలు వేయించిన పార్టీ సీనియర్ నాయకుడు కే.పీ.మురళీకృష్ణ తదితరులు



రాంనగర్ మీసేవ వద్ద పల్స్‌పోలియో కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న బీఆర్ఎస్ నగర సీనియర్ నాయకుడు నేత శ్రీనివాస్, అడిక్‌మెట్ డివిజన్ ప్రధాన కార్యదర్శి కె.సురేందర్



సబర్మతినగర్‌లో పల్స్‌పోలియో కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న తెలంగాణ జన సమితి ముషీరాబాద్ నియోజకవర్గ కన్వీనర్ మెరుగు శ్రీనివాస్‌యాదవ్



రంగానగర్‌లో చిన్నారులకు చుక్కల మందు వేస్తున్న బీఆర్ఎస్ భోలక్‌పూర్ డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రావు

మున్నూరుకాపుల సంక్షేమానికి కృషి : చంద్రమోహన్

చిక్కడపల్లి, అక్టోబరు 12(ఆంధ్రజ్యోతి): మున్నూరుకాపుల సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తానని మున్నూరుకాపు మహాసభ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు గంప చంద్రమోహన్ అన్నారు. ఆదివారం త్యాగరాయగానసభలో ముషీరాబాద్ నియోజకవర్గం మున్నూరుకాపు సంక్షేమ సంఘం కన్వీనర్ గంగం రవి, అధ్యక్షుడు రెబ్బ రామారావు, ప్రధాన కార్యదర్శి కుడిది రాజు ఆధ్వర్యంలో మున్నూరుకాపుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా గంప చంద్రమోహన్ మాట్లాడుతూ ప్రతిభావంతులైన మున్నూరుకాపు విద్యార్థుల కోసం విద్యానిధిని రూ.5లక్షలతో ఏర్పాటు చేస్తున్నామని ప్రకటించారు. త్వరలోనే దీన్ని కోటి రూపాయలకు నిధిని సేకరించి విద్యార్థులకు స్కాలర్‌షిప్ ఇస్తామని చెప్పారు. మున్నూరుకాపుల సంక్షేమం కోసం జిల్లా, మండల, గ్రామస్థాయిల్లో పర్యటించి అనేక సంక్షేమ కార్యక్రమాలను అందించామన్నారు. ముషీరాబాద్ మున్నూరుకాపు సంక్షేమ సంఘం కన్వీనర్ గంగం రవి, అధ్యక్షుడు రెబ్బ రామారావు, ప్రధాన కార్యదర్శి కుడిది రాజు, కార్యదర్శి దామోదర్ మాట్లాడుతూ మున్నూరుకాపుల అభివృద్ధికి అహర్నిశలూ కృషి చేసిన సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు గంప చంద్రమోహన్‌ను మళ్లీ అధ్యక్షుడిగా ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. మున్నూరుకాపులు అందరూ ఐక్యంగా ఉండి ఆర్థిక, రాజకీయ, విద్యాపరంగా అభివృద్ధి సాధించాలని అన్నారు. ఈసందర్భంగా సమావేశంలో గంప చంద్రమోహన్‌కు మద్దతు పలుకుతూ తీర్మానం చేసి ఆమోదించారు. కార్యక్రమంలో ముషీరాబాద్ మున్నూరుకాపు సంఘం నాయకులు ఐలి శ్రీనివాస్, మారిశెట్టి నర్సింగ్‌రావు, ఉదయ్, రాకేష్‌కుమార్, దోనేటి సత్యం, భానుచందర్, కుమారస్వామి, సుధాకర్, గడ్డమీది శ్రీనివాస్, గంట శ్రీనివాస్, గవ్వ రాజు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గంప చంద్రమోహన్, పక్కన కుడిది రాజు, గంగం రవి తదితరులు



కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్ అభ్యర్థిగా నవీన్‌యాదవ్‌ను అధిష్ఠానం ప్రకటించిన నేపథ్యంలో జీహెచ్ఎంసీ మాజీ ఫ్లోర్‌లీడర్ దిడ్డి రాంబాబు కలిసి ఆయనకు మద్దతు ప్రకటించారు. జూబ్లీహిల్స్‌లో నవీన్‌యాదవ్ గెలుపు కోసం కృషి చేస్తామని రాంబాబు తెలిపారు.

- రాంనగర్, ఆంధ్రజ్యోతి



అనారోగ్యంతో బాధపడుతున్న అఖిలభారత యాదవ మహాసభ మాజీ అధ్యక్షుడు బద్దుల బాబురావుయాదవ్‌ను ఆదివారం కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి నింబోలిఅడ్డలోని ఆయన నివాసంలో పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కన్నె రమేష్‌యాదవ్, నంద కిషోర్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

- బర్కత్‌పుర, ఆంధ్రజ్యోతి

గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలి

● సోషలిస్ట్ పార్టీ(ఇండియా) రాష్ట్ర అధ్యక్షురాలు రచ్చ సుభద్రారెడ్డి

నల్లకుంట, అక్టోబరు 12(ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి సోషలిస్ట్ పార్టీ కార్యకర్త పనిచేయాలని సోషలిస్ట్ పార్టీ(ఇండియా) రాష్ట్ర అధ్యక్షురాలు రచ్చ సుభద్రారెడ్డి సూచించారు. పార్టీ కార్యకర్తలు ప్రణాళికాబద్ధంగా ఇంటింటికీ వెళ్లి ప్రజలను పార్టీ అభ్యర్థి విజయం కోసం పనిచేయాలని అన్నారు. ఆదివారం హైదర్‌గూడలోని ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో తొలి, మలిదశ ఉద్యమంలో పోరాటం, రచయిత్రిగా, రిటైర్డ్ గెజిటెడ్ ఆఫీసర్‌గా పనిచేసిన తాను నిత్యం ప్రజల హక్కుల కోసం పోరాటం చేశానన్నారు. ప్రజా సంక్షేమమే సోషలిస్ట్ పార్టీ ఇండియా లక్ష్యమన్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారం, హక్కుల సాధన కోసం పనిచేస్తున్న తనను గెలిపించాలని ఆమె ప్రజలను కోరారు. కార్యక్రమంలో సోషలిస్ట్ ఇండియా పార్టీ నాయకులు ఎర్ర రాజేష్, మహేష్, నర్సింహ, సిద్ధార్థ, పవన్, పాషా పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రచ్చ సుభద్రారెడ్డి తదితరులు

కాంగ్రెస్ రెండు నాల్కల ధోరణి ప్రదర్శిస్తోంది

రాంనగర్, అక్టోబరు 12(ఆంధ్రజ్యోతి) : కాంగ్రెస్ పార్టీ బీసీ రిజర్వేషన్లపై రెండు నాల్కల ధోరణి ప్రదర్శిస్తోందని తెలంగాణ కమ్యూనిస్టు అధ్యక్షుడు వెంకటస్వామి ఆరోపించారు. బీసీ జనాభా ప్రకారం 42శాతం రిజర్వేషన్లతోనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేలా సీఎం రేవంత్‌రెడ్డి కృషిచేయాలని కోరారు. ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ప్రజా సమస్యలు, పార్టీ హామీలు, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలపై సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు 42శాతం రిజర్వేషన్ల అమలు కోసం సీఎం అన్ని పార్టీలు, ప్రజా సంఘాలతో కలిసి ఢిల్లీలో ఒత్తిడి తీసుకురావాలన్నారు. రిజర్వేషన్లను 9వ షెడ్యూల్‌లో చేర్పించాలన్నారు. కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ అధ్యక్షుడు ప్రఫుల్ రాంరెడ్డి, సోషలిస్ట్ పార్టీ ఇండియా యునైటెడ్ అధ్యక్షుడు పురుషోత్తం, బహుజన ముక్తి పార్టీ అధ్యక్షుడు అంసోల్ లక్ష్మణ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ భరత్‌భూషణ్, జే.బీ.రాజు, స్కైలాబ్‌బాబు

చీఫ్ జస్టిస్‌పై జరిగిన దాడి రాజ్యాంగంపై దాడి

● రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

రాంనగర్, అక్టోబరు 12(ఆంధ్రజ్యోతి): సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ గవాయిపై జరిగిన దాడి భారత రాజ్యాంగంపై దాడి అని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఈ దాడికి నిరసనగా ఈనెల 15న ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో నిరసన ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో కులవివక్ష వ్యతిరేక పోరాట సమితి, డీవైఎఫ్ఐల ఆధ్వర్యంలో సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ గవాయిపై జరిగిన దాడి అనే అంశంపై రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ అప్పికట్ల భరత్‌భూషణ్, జే.బీ.రాజు, కేవీపీఎస్ ప్రధాన కార్యదర్శి స్కైలాబ్‌బాబు, డీవైఎఫ్ఐ ప్రధాన కార్యదర్శి వెంకట్ మాట్లాడారు. న్యాయవాది రాకేష్‌కిషోర్ వెనుక ఆర్ఎస్ఎస్ హస్తం ఉందని ఆరోపించారు. ధర్మం ముసుగులో దౌర్జన్యాలు జరుగుతున్నాయని అన్నారు. ఈ నెల 15న జరిగే నిరసన కార్యక్రమాల్లో ప్రజా సంఘాలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కోట రమేష్, కృపాసాగర్, రాములు, ఆర్.వెంకట్రాములు, శ్రీరాంనాయక్, ఎం.శోభన్, భూ పతి వెంకటేశ్వర్లు, నాగరాజు, కిరణ్, పల్లెల వీరస్వామి, అనిల్‌కుమార్, పరుశరాం, నాగేశ్వర్‌రావు, ఆంజనేయులు, ఉదయ్‌కుమార్, అంజన్న, మోహన్‌కృష్ణ, రాంబాబు, జావేద్ పాల్గొన్నారు.

సంగీతం ఒక మంచి ఔషధం : సాయిప్రసాద్

రాంనగర్, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి) : సంగీతం అన్నది ఒక మంచి ఔషధం వంటిదని, సంగీతాన్ని పాడినా, విన్నా మానసిక ఒత్తిడిని దూరం చేయడమే కాకుండా మనిషిలో ఎంతో ఉల్లాసానికి దోహదపడుతుందని ప్రముఖ సంగీత గురువు తాడేపల్లి సాయిప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం హిమాయత్‌నగర్‌లోని సగేరా మ్యూజిక్ స్టూడియోలో స్వరాలాపన సంస్థ ఆధ్వర్యంలో సీజన్ 12 పేరుతో సంగీత కార్యక్రమం నిర్వహించారు. దేవినాయుడు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్‌తోపాటు తెలంగాణ, ఏపీ రాష్ట్రంలోని గాయనీ, గాయకులు ఉల్లాసభరితంగా పాటలను ఆలపించారు. ఉదయం 9 నుంచి రాత్రి 9 గంటల వరకు సాగిన ఈ సంగీత కార్యక్రమానికి గాయకులు మార్కుపుడి ప్రసాద్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఈ సందర్భంగా అనంత ఘంటసాలద ఆరాధన సమితి సభ్యులు జి.వి.రామయ్య, పి.నాగరాజు, కె.సుదర్శన్‌బాబు, కె.మహిదర్, ఉమాదేవిలు తమ గళమాధుర్యంతో ఆలపించిన గీతాలను ఆహుతులను అలరించాయి. అనంతరం గాయకులు సాయిప్రసాద్‌ను సత్కరించారు.

రాజకీయంగా ఎదిగినప్పుడే దళితులకు సమన్యాయం

● బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎమ్మెన్ శ్రీనివాస్‌రావు

● ఘనంగా దళిత రాష్ట్ర ఐక్యవేదిక దసరా మిలాప్

ముషీరాబాద్, అక్టోబరు 12(ఆంధ్రజ్యోతి) : దళితులు రాజకీయంగా, విద్యాపరంగా ఎదిగినప్పుడే సమాజంలో సమ న్యాయం లభిస్తుందని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎమ్మెన్ శ్రీనివాస్‌రావు సూచించారు. ఆదివారం రాంనగర్‌లోని ఎస్ఆర్‌డీ గ్రౌండ్‌లో తెలంగాణ దళిత రాష్ట్ర ఐక్యవేదిక ఆధ్వర్యంలో దసరా సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్, బాబూజగ్జీవన్‌రామ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన సభకు ఐక్యవేదిక కన్వీనర్ వివేక్, కోకన్వీనర్ శ్యాంసుందర్‌లు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెన్ శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ నియోజకవర్గంలో 50వేల పై చిలుకు ఉన్న దళితులు రాజకీయాలను శాసించే స్థాయిలో ఎదగాలని సూచించారు. 13 ఏళ్లుగా దసరామిలాప్ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ నియోజకవర్గంలో దళితులను ఏకతాటిపైకి తీసుకువస్తున్నారని పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా దళితులు ఏకమై రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో సత్తాచాటాలన్నారు. రాష్ట్ర దళిత ఐక్యవేదికలో యువతకు ప్రాధాన్యత ఇస్తూ ప్రోత్సహించాలన్నారు. ఐక్యవేదిక కన్వీనర్ వివేక్, కోకన్వీనర్ శ్యాంసుందర్ మాట్లాడుతూ నియోజకవర్గం వారిగా త్వరలో నూతన కమిటీలు వేసి ఐక్యవేదికను మరింత బలోపేతం చేస్తామన్నారు. కమిటీల నియామకాలలో యువతకు ప్రాధాన్యం ఇస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ రచనశ్రీ, దళిత ఐక్యవేదిక నాయకులు గజ్జల సూర్యనారాయణ, గడ్డం నవీన్, గండి కృష్ణమాదిగ, మల్లేష్, సదానంద్, స్వామి, గిరి, నందగిరి నర్సింహ, నర్సింగ్‌రావు, సంగపాక భాస్కర్, వై. శ్రీనివాస్‌రావు, హరీష్, భాస్కర్, రమేష్, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.



దసరామిలాప్‌లో అభివాదం చేస్తున్న ఐక్యవేదిక నాయకులు ఎమ్మెన్ శ్రీనివాస్‌రావు, వివేక్, శ్యాంసుందర్, గడ్డం నవీన్, కార్పొరేటర్ రచనశ్రీ